# ఆ మండలాల్లో కనిపించని బీసీ బంద్ ప్రభావం



(గద్వాల అక్టోబర్ 18 వుదయం ప్రతినిధి) :జోగులాంబ గద్వాల జిల్లాలో రాష్ట్రవ్యాప్తంగా బీసీలకు 42% రిజర్వేషన్లు అమలు చేయాలని వివిధ బీసీ సంఘాలు చేపట్టిన బంద్ కు జోగులాంబ గద్వాల జిల్లా కేటిదొడ్డి మండలంలో పెద్దగా స్పందన కనిపించలేదు. స్థానికంగా రోజువారీగానే యథావిధిగా సాగింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో మండలంలో ఇప్పటికే ఎంపీపీ, జడ్పీటీసీ స్థానాలు బీసీలకు కేటాయించడంతో మాకెందుకు ఈ రిజర్వేషన్ ఉద్యమం? అంటూ ప్రజలు తమ తమ వ్యాపారాలు పనుల్లో నిమగ్నమయ్యారు. మార్కెట్లు, దుకాణాలు, విద్యాసంస్థలు నడిచాయి. సాధారణంగాకొంతమంది స్థానికులు మాట్లాడుతూ మా మండలంలో బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యం ఉన్నందున, అదనంగా బంద్ అవసరం లేదని భావించాం అని తెలిపారు. జిల్లాలో ఇతర మండలాలతో పోలిస్తే ఐజ కేటిదొడ్డి మండలాల్లో బంద్ ప్రభావం కనిపించకపోవడం చర్చనీయాంశమైంది.

# శనేశ్వర స్వామికి పాక్షిక శనిత్రయోదశి తిలతైలా అభిషేక పూజలు...




నాగర్ కర్నూల్ ,అక్టోబర్ 18(వుదయం ప్రతినిధి) :శ్రీ విశ్వవసు సంవత్సరం ఆశ్వీజ మాసం కృష్ణ పక్షం ద్వాదశి త్రయోదశి శనివారం నాడు బీజినేపల్లి మండలం పరిధిలోని నంది వడ్డేమాన్ గ్రామంలో గల శనేశ్వర స్వామికి వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులచే తిలతైలా అభిషేకలు భక్తిశ్రద్ధలతో జరిగాయి. శ్రీసార్థాసప్త జేష్టమాత సమేత శనేశ్వర స్వామికి పాక్షిక శని త్రయోదశి శనివారం నాడు ప్రత్యేకంగా తిల తైల అభిషేకాల పూజలు నిర్వహించారు.ఆలయ ప్రధాన అర్చకులు డాక్టర్ గవ్వమఠం విశ్వనాథ శాస్త్రి మాట్లాడుతూ ఈ మాసంలోభక్తి పూర్వకంగా స్వామివారిని కొలవడం ఎంతో విశేష ఫలితం అన్నారు.భక్తులు ప్రతి మాసంలో శనివారం నాడు అష్టమి, నవమి, త్రయోదశి, చతుర్దశి, అమావాస్య తిథులు ఉన్న రోజు శనేశ్వర స్వామిని పూజించిన విశేష ఫలితం ఉ ంటుందన్నారు.ఈ ఆలయంలో గోన బుద్ధారెడ్డి కాలం నాటి బ్రహ్మ సూత్రం గల పరమశివునికి ఈరోజు భక్తులచే రుద్రాభిషేక పూజలు,అర్చనలు,గణపతి, నందీశ్వర స్వామి వారికి ప్రత్యేక అర్చనపూజలు భక్తులచే నిర్వహించారు.అనంతరం భక్తులకు వేద ఆశీర్వచనం తీర్థ ప్రసాదాల పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో ఆలయ ఆలయ చైర్మన్ వెల్దండ గోపాల్ రావు,కమిటీ సభ్యులు రాజేష్,ప్రభాకరచారి, పుల్లయ్య,అడ్వకేట్ వీర శేఖర్ చారి, శ్రీకాంత్ రెడ్డి, ఆలయ ఆర్చకులు గవ్వమఠం శాంతి కుమార్,ఉ మమహేశ్వర్, సిబ్బంది గోపాల్ రెడ్డి భక్తులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ బంద్ కు మద్దతుగా బైక్ ర్యాలీ ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి



(గద్వాల అక్టోబర్ 18 వుదయం ప్రతినిధి) : జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని రాష్ట్ర వ్యాప్తంగా బీసీ సంఘాలు పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో నేడు బీసీ బంద్ సందర్భంగా గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి బీసీల పోరాటానికి సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ప్రధాన రహదారి గుండా బైక్ ర్యాలీ నిర్వహించారు. పాత బస్టాండ్ వద్ద నిర్వహించిన నిరసన కార్యక్రమంలో పాల్గొని బీసీలకు రాజ్యాంగ బద్ధమైన హక్కులు అందించాలని గళమెత్తారు.

ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించాలని అసెంబ్లీలో ఇప్పటికే బిల్లుకు ఆమోదం లభించింది. అన్ని పార్టీలు ఏకగ్రీవంగా ఆ బిల్లుకు మద్దతు తెలిపాయి. ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం బాధ్యత తీసుకొని పార్లమెంట్ లో చట్టం చేసి చట్టబద్ధత కల్పించాల్సిన అవసరం ఉంది అని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంపై ప్రేమ చూపిస్తామని చెప్పే కేంద్రం, బీసీలకు హక్కు ఇవ్వడంలో మాత్రం ఎందుకు వెనుకడుగేస్తోంది? రాష్ట్రంలోని బీజేపీ ఎంపీలు పార్లమెంటులో ఈ అంశంపై చర్చించి బీసీల రిజర్వేషన్ల కోసం కృషి చేయాలి అని వ్యాఖ్యానించారు బీసీల 42 శాతం రిజర్వేషన్ కోసం బీసీలు ఏ నిరసన కార్యక్రమం చేసినా నేను వారితోనే ఉంటా వారికి నా సంపూర్ణ మద్దతు ఉంది. బీసీల హక్కుల కోసం ఎప్పటికీ పోరాడుతాను అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, జిల్లా సీనియర్ నాయకులు, పార్టీ కార్యకర్తలు, యువజన సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రాష్ట్రంలో మద్దతిచ్చి.. కేంద్రంలో భాజపా వెనకడుగు

ఖైరతాబాద్, అక్టోబర్ 18(ఎ.ఎం.ఎస్): తెలంగాణ వ్యాప్తంగా బీసీ బంద్ సందర్భంగా హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి, సీతక్క, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, ఇతర ముఖ్య నేతలు నిరసన చేపట్టారు. రాజ్యాంగంలో జనాభా ప్రాతిపదికన బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కల్పనకు చట్టబద్ధత కల్పించాలని కేంద్రంలో ఉన్న భాజపాను డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడారు. బీసీ బంద్‌లో తెలంగాణ వ్యాప్తంగా మంత్రులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొంటున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బీసీ రిజర్వేషన్లపై చిత్తశుద్ధితో పని చేస్తోందన్నారు. ఇందు కోసం కుల సర్వే నిర్వహించినట్లు తెలిపారు. భాజపా రాష్ట్రంలో బీసీ బిల్లుకు మద్దతిచ్చి.. కేంద్రంలో మాత్రం వెనకడుగు వేస్తోందని విమర్శించారు.

# అరటి సాగుపై అవగాహన సదస్సు...

### జిల్లా ఉద్యాన అధికారి శ్యాం ప్రసాద్



కోరుట్ల అక్టోబర్ 18 (వుదయం ప్రతినిధి) మేడిపల్లి మండలం కట్లకుంట గ్రామంలో అరటి పంట సాగుపై ఉ ద్యాన శాఖ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా జిల్లా ఉద్యాన అధికారి శ్యాంప్రసాద్ మాట్లాడుతూ రైతులు వరి పత్తి పంట సాంప్రదాయ పంటలే కాకుండా అధిక ఆదాయం ఇచ్చిన అరటి సాగుపై కూడా దృష్టి సారించాలని సూచించారు అరటి సాగుతో తక్కువ కాలంలో అధిక ఆదాయం పొందవచ్చు అని తెలిపారు. అరటి సాగును ప్రోత్సహించడానికి ఉ ద్యాన శాఖ ద్వారా సబ్సిడీ అందిస్తున్నట్లు తెలిపారు గతంలో జిల్లాలో 1500 ఎకరాలు అరటి సాగు ఉండేదని ప్రస్తుతం 24 ఎకరాలకు తగ్గిందని మార్కెట్లో అరటిపండుకు మంచి డిమాండ్ ఉందని ఢిల్లీ నుంచి వ్యాపారస్తులు వచ్చి కొనుగోలు చేయడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు అరటి మొక్కలు సరఫరా చేసే కంపెనీల గురించి అరటి సాగులో నాణ్యమైన దిగుబడి కి అవలంబించాల్సిన పద్ధతుల గురించి వివరించారు అరటి నీరు నిల్వని భూముల్లో సాగు చేసుకోవచ్చని గెలల బరువు పెరగడానికి తప్పనిసరిగా సూక్ష్మ పోషకాల మిశ్రమం స్ప్రే చేయాలని ఉద్యాన శాఖ ద్వారా ఎకరానికి 28 వేల సబ్సిడీ అందజేస్తున్నట్లు తెలిపారు అనంతరం మేడిపల్లి మండల వ్యవసాయ అధికారి షాహీద్ మాట్లాడుతూ రైతులు అరటి సాగు పైన దృష్టి సారించి అధిక లాభాలు పొందాలని తెలిపారు అరటి సాగుపై ఆసక్తిగల రైతులు పట్టాదారు పాస్ పుస్తకం ఆధార్ కార్డు బ్యాంకు ఖాతా జిరాక్స్ ఒక పాస్పోర్ట్ సైజ్ ఫోటోతో సంబంధిత హెచ్ ఈ ఓ కి ఏఈఓ కు లేదా జగిత్యాల ఉద్యాన కార్యాలయంలో దరఖాస్తు చేసుకోగలరని జిల్లా ఉద్యాన అధికారులు సూచించారు ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన అధికారి జి శాంప్రసాద్ మండల వ్యవసాయ అధికారి షాహిద్ వ్యవసాయ విస్తరణ అధికారి రాధా ఉద్యాన విస్తరణ అధికారి అనిల్ కుమార్ రైతులు పాల్గొన్నారు

# బీసీ బందుకు బిఆర్ఎస్ పూర్తి మద్దతు...

### భారత రాష్ట్ర సమితి కోరుట్ల మండల అధ్యక్షులు దారిశెట్టి రాజేష్



కోరుట్ల అక్టోబర్ 18 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ భారత రాష్ట్ర సమితి పార్టీ ఆధ్వర్యంలో బీసీ బందుకు పూర్తి మద్దతు తెలుపు ర్యాలీ నిర్వహించే దుకాణాలను బంధు చేయించిన భారత రాష్ట్ర సమితి పార్టీ నాయకులు ఈ సందర్భంగా భారత రాష్ట్ర సమితి పార్టీ కోరుట్ల మండల అధ్యక్షులు దారిశెట్టి రాజేష్ మాట్లాడుతూ రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు బీసీల కు చట్టసభలో విద్యా ఉ ద్యోగాలలో 42శాతం చట్టబద్ధమైన రిజర్వేషన్లు కల్పించిన తర్వాతనే ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేస్తూ నిరసన వ్యక్తం చేయడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి పార్టీ కోరుట్ల మండల అధ్యక్షులు దారిశెట్టి రాజేష్ తో పాటు భారత రాష్ట్ర సమితి పార్టీ వివిధ హెూదా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశం...

### ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్



జగిత్యాల అక్టోబర్ 18 (వుదయం ప్రతినిధి) బీసీ బిల్లు 42 శాతం రిజర్వేషన్ కు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని అసెంబ్లీ లో రెండు రోజుల పాటు చర్చ అనంతరం అన్ని పార్టీలు ఆమోదం తెలిపాయని గవర్నర్ వద్ద బిల్లు పెండింగ్ ఉందని రాష్ట్ర ప్రభుత్వం డెడికేషన్ కమిషన్ ఏర్పాటు చేసి 42 శాతం బీసీ రిజర్వేషన్ అమలుకు చర్యలు చేపట్టిందన్నారు రాష్ట్రంల కుల గణన తో పాటు రాజకీయ విద్య సామాజిక ఆర్థిక అంశాల పై గణన చేపట్టిన రాష్ట్రం తెలంగాణ అని దేశంలోనే మొదటి సారి 1 లక్ష మంది ఉపాధ్యాయులు ఉద్యోగులు తో 1 కోటి 20 లక్షల ఇండ్ల లో సర్వే చేపట్టి సమాచారం సేకరణ చేయటం దేశంలోనే మొదటి రాష్ట్రం తెలంగాణ నిలిచిందన్నారు తమిళ నాడు తరహా 9వ షెడ్యూల్ లో చేర్చి బీసీ రిజర్వేషన్ అమలుకు

విస్తృతంగా కమిటీ లు వేయటం జరిగిందని డిల్లీ లో బీసీ రిజర్వేషన్ పై రాష్ట్రపతి అపాయింట్మెంట్ కూడా ఇవ్వలేదని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద ధర్నా కార్యక్రమం చేపట్టిందని తానుకూడా పాల్గొన్నానన్నారు దేశంలోనీ మెజారిటీ పార్టీలు జంతర్ మంతర్ వద్ద మద్దతు ప్రకటించాయని రాష్ట్ర స్థానిక సంస్థల ఎన్నికల కు 42 శాతం రిజర్వేషన్ తో నోటిఫికేషన్ ఇవ్వడం జరిగిందని జగిత్యాల నియోజకవర్గ స్థాయిలో గత స్థానిక సంస్థల ఎన్నికల్లో 70 నుండి 75 శాతం బలహీన వర్గాలకు టికెట్లు ఇవ్వడం జరిగిందన్నారు కోర్టు తీర్పును గౌరవిస్తూ బి ఫాం లు ఇచ్చే అవకాశం వస్తే 42 శాతం టికెట్లను బీసీ లకు ఇచ్చే విధంగా కృషి చేస్తానన్నారు రాష్ట్రంలో బీసీ ఐకాస చేపట్టిన బీసీ బంధు కు జగిత్యాల ఎమ్మెల్యే గా తాను సంపూర్ణ మద్దతు ఉంటుందని కాంగ్రెస్ పార్టీ కూడా మద్దతు తెలిపిందన్నారు వచ్చే ఎన్నికల్లో జగిత్యాల నియోజకవర్గంలో బీసీ లకు న్యాయం జరిగేలా 42 శాతం రిజర్వేషన్ కు తన పూర్తి సహకారం ఉంటుందన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు గిరి నాగభూషణం బాల ముకుందం అడువల లక్ష్మణ్ గోలి శ్రీనివాస్ రవీందర్ రావు కోల శ్రీనివాస్ నక్కల రవీందర్ రెడ్డి అంజన్న రాజేశ్వరరెడ్డ శ్రీనివాస్ మల్లారెడ్డి తొలిప్రేమ శ్రీనివాస్ మల్లన్న బోనగిరి నారాయణ గోడిసెల గంగాధర్ మహేశ్వర్ రావు జుంబర్తి రాజ్ కుమార్ యం ఏ ఆరిఫ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# వ్యాయామశాల ప్రారంభోత్సవ ఆహ్వాన పత్రిక ఎమ్మెల్యే సంజయ్ కి అందజేత...



జగిత్యాల అక్టోబర్ 18 (వుదయం ప్రతినిధి) శ్రీ ఆంజనేయ వ్యాయామశాల జగిత్యాల సొసైటీ కమిటీ సభ్యులు జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ ను శనివారం మర్యాదపూర్వకంగా కలిసి తేదీ 29 10 2025 బుధవారం రోజున ఉదయం 11 గంటలకు శ్రీ ఆంజనేయ వ్యాయామశాల ప్రారంభోత్సవం సందర్భంగా కార్యక్రమానికి హాజరుకావాలని అలాగే హనుమంతుని విగ్ర ప్రతిష్ట హెూమం అన్న ప్రసాద కార్యక్రమం ఉన్నందున తప్పకుండా విచ్చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ కోరిన శ్రీ ఆంజనేయ వ్యాయామశాల కమిటీ సభ్యులు యువతకు మన ప్రాచీన కలలైనటువంటి కుస్తీ కర్ర సాము కత్తి సాము వంటి అరుదైన భారతీయ ప్రాచీన కళల గురించి నేటి యువతకు మంచి సందేశం ఇవ్వాలని కోరారు ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు జుంబర్తి రాజ్ కుమార్ అరుమళ్ళ పవన్ కుమార్ చాంద్ పాషా సీనియర్ నాయకులు చంద్ర వృద్విఠర్ శ్రీ ఆంజనేయ వ్యాయామశాల జగిత్యాల సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు నీలగిరి వికాస్ రావు ప్రధాన కార్యదర్శి ఎదురుగట్ల పరంధాం తదితరులు పాల్గొన్నారు

# బిసి జేఏసీ బంధులో పాల్గొన్న ఏఐసీసీ కార్యదర్శి డాక్టర్ సంపత్ కుమార్



(అలంపూర్ అక్టోబర్ 18 వుదయం ప్రతినిధి) జోగులాంబ గద్వాల జిల్లా ఎర్రవల్లి చౌరస్తా లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బిసి రిజర్వేషన్ కొరకు బిసి సంఘాల జేఏసీ చేపట్టిన తెలంగాణ బంద్ కి మద్దతుగా శనివారం ఏఐసీసీ కార్యదర్శి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎస్ ఏ సంపత్ కుమార్ అద్వర్యంలో జోగులాంబ గద్వాల జిల్లా ఓబీసీ చైర్మెన్ నల్లారెడ్డి అధ్యక్షతన ఎర్రవల్లి మండల అధ్యక్షుడు వెంకటేష్ , కాంగ్రెస్ పార్టీ ముక్య నాయకులు అంతా కలిసి ఎర్రవల్లి లో బంధు నీ విజయవతం చేశారు ,ఈ బంధు లో వ్యాపారస్థులు, అంతా సహకరించి బీసీలకు మద్దతు పలికారు. ఈ కార్యక్రమంలో సంపత్ కుమార్ తో పాటు,వివిధ మండలాల మండల అధ్యక్షులు,మార్కెట్ కమిటీ చైర్మన్ దొడ్డప్ప,గ్రంథాలయ కమిటీ చైర్మెన్ నీలి శ్రీనివాస్,సీనియర్ నాయకులు నల్లారెడ్డి,జోగుల రవి,కుమార్,
యితర ముఖ్య నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# పాగుంట స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు 21 నుండి 23 వరకు



(గద్వాల అక్టోబర్ 18 వుదయం ప్రతినిధి) జోగులాంబ గద్వాల జిల్లా కె.టి దొడ్డి మండల పరిధిలోని పాగుంట, వెంకటా పురం గ్రామంలో శ్రీశ్రీశ్రీ పాగుంట లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సంద ర్భంగా ఆలయ కార్యనిర్వహ ణాధి కారి పురంధర్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చలువ పందిళ్ళు మరుగుదొడ్లు త్రాగునీరు తదితర వసతులు కల్పిస్తు న్నారు.21-10-2025 మంగళవారం కళ్యాణ మహెూత్సవం.22-10-2025 బుధవారం రథోత్సవం మహెూత్సవం. 23-10-2025 గురువారంస్వామివారి పల్లకి సేవజరుగుతుందని తెలిపారు.
ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా శ్రీ పాగుంట లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించాలనీ వివిధ రాష్ట్రాల నుండి వచ్చే భక్తులకు,ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని రకాల సౌకర్యాలను కల్పించ నున్నట్లు బ్రహ్మోత్సవాలు విజయవంతం చేయాలని కోరారు.


# నూతన గద్వాల స్పెషల్ బ్రాంచ్ సీఐ రవిని కలిసిన బీచుపల్లి పురోహితులు నాయకులు



(గద్వాల అక్టోబర్ 18 వుదయం ప్రతినిధి) జోగులాంబ గద్వాల జిల్లాకు నూతనంగా వచ్చిన స్పెషల్ బ్రాంచ్ సిఐ రవి ను జిల్లా ఎస్పీ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన బీచుపల్లి పుష్కర ఘాట్ క్షేత్రం పురోహితులు అనిల్ శర్మ కేటి దొడ్డి మండలం బిజేవైఎం వైస్ ప్రెసిడెంట్ అశోక్‌లి

# అర్హులు సీఎం సహాయనిధిని సద్వినియోగం చేసుకోవాలి...

### : మాజీ కార్పొరేటర్ కె ఎం గౌరీష్



కుత్బుల్లాపూర్, అక్టోబర్ 18,(వుదయం ప్రతినిధి),చింతల్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో 131 - కుత్బుల్లాపూర్ డివిజన్ పద్మా నగర్ ఫేజ్ 2 కి చెందిన బాలుడు బొమ్మగాని రేయన్ష్ తండ్రి బొమ్మగాని గౌతమ్ కుమార్ (8) అనారోగ్య సమస్యతో బాధపడుతున్న విషయాన్ని స్థానిక నాయకులు శ్రీనివాస్ ద్వారా తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ వెంటనే స్పందించి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి బొమ్మగాని రేయాన్ష్ కు (1,10,000/- రూపాయలు) విలువ గల ఎల్వోసీ చెక్కును మంజూరు చేయించగా మాజీ కార్పొరేటర్ కెఎం.గౌరీష్ లబ్ధిదారుల కుటుంబ సభ్యులకు ఎల్ఓసి చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరోగ్యం బాగోలేక మెరుగైన చికిత్సకై ఎదురుచూస్తున్న ప్రతి ఒక్క నిరుపేద లబ్ధిదారుడు ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకుంవాలని తెలిపారు.

# ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ జన్మదిన వేడుకలు నిర్వహించిన వికలాంగులు



కోరుట్ల అక్టోబర్ 18 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణంలో గల శ్రీ సాయిరాం దేవాలయంలో శనివారం కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ జన్మదిన వేడుకలను నిర్వహించిన కోరుట్ల పట్టణ వికలాంగులు ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ జన్మదినాన్ని పురస్కరించుకొని కేక్ కట్ చేసి ఒకరినొకరు స్వీట్ పంపిణీ చేసుకొని సంబరాలు జరుపుకున్నారు అనంతరం వికలాంగులు మాట్లాడుతూ ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఇలాంటి జన్మదిన వేడుకలు మరిన్ని జరుపుకోవాలని కోరుకుంటున్నామన్నారు ఈకార్యక్రమంలో వొడ్నాల శ్రీనివాసరావు సదుల మనోజ్ కుమార్ ఎంజెఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చెట్పల్లి లక్ష్మణ్ మంగ సాయి నిఖిల్ ఎండి ఫారూఖ్ భాయ్ గట్ల సాయి ప్రసాద్ ఎండి ఇంతియాజ్ మాజీ కౌన్సిలర్ పేర్ల సత్యం రాజు ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ జేఏసి నేటి బంద్ రిజర్వేషన్ల సాధనకు పునాది...

**- టీబీసీ జేఏసి రాష్ట్ర అధ్యక్షులు హరి అశోక్ కుమార్**



జగిత్యాల అక్టోబర్ 18 (వుదయం ప్రతినిధి) బీసీ జేఏసీ శనివారం బంద్ రిజర్వేషన్ల సాధన కు పునాది అని టీబీసీ జేఏసి అధ్యక్షులు హరి అశోక్ కుమార్ అన్నారు బంద్ సందర్భంగా శనివారం జగిత్యాల పట్టణంలో బీసీ సంఘాల నాయకులు స్థానిక సంస్థల్లో బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు అమలు కోరుతూ వివిధ ఆందోళన ప్రదర్శనలు నిర్వహించారు పట్టణంలో బైక్ ర్యాలీ ఆర్డీవో కార్యాలయం ముందు ఆందోళన ప్రదర్శన నిర్వహించారు ఈసందర్భంగా టీబీసీ జెఏసి అధ్యక్షులు హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ అన్ని రంగాల్లో బీసీ లకు 42శాతం రిజర్వేషన్ల సాధనకు అన్ని వర్గాలు చేసిన నేటి బంద్ సెగ ఢిల్లీ ని తాకిందన్నారు తెలంగాణ ఉద్యమ తరహా లో బీసీ ఉద్యమం చేయాలన్నారు బీసీ జేఏసీ నాయకులు అన్ని రాజకీయ పార్టీ ల వారు ఎం ఆర్ పి ఎస్ కుల సంఘాలు విద్యార్థి సంఘాలు తదితర సంఘాల వారు బంద్ లో పాల్గొని విజయవంతం చేసినందుకు ఉద్యమ అభినందనలు తెలిపారుఈ కార్యక్రమంలో బీసి జేఏసి నాయకులు మానాల కిషన్ బ్రహ్మాండబేరి నరేష్ ఆడువాల లక్ష్మణ్ చెదలు సత్యనారాయణ చింత గంగాదర్ జీకూరి శ్రీహరి నరేష్ బండారి విజయ్ సింగం భాస్కర్ పుప్పాల నర్సింగ రావు పెండెం చిన్న గంగాదర్ గంగం జలజ కస్తూరి శ్రీమంజరి తదితరులు పాల్గొన్నారు.

# బీసీ బందున విజయవంతం చేసిన ప్రజలు...

**- ప్రజలకు ధన్యవాదాలు తెలిపిన బీసీ జేఏసీ చైర్మన్ పుప్పాల లింబాద్రి**



మెట్ పల్లి అక్టోబర్ 18 (వుదయం విలేఖరి) బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని రాష్ట్ర బీసీ చేసి ఇచ్చిన పిలుపుమేరకు శనివారం మెట్పల్లి పట్టణంలో విద్యాసంస్థల వ్యాపార వర్గాలు స్వచ్ఛందంగా బందు పాటించి బందుకు సహకరించినందుకు రాజకీయ పార్టీల నాయకులకు కార్యకర్తలకు బీసీ సంఘాల నాయకులు ఇట్టి బందుకు ఎస్సీ ఎస్టీ మైనారిటీ సంఘాలు మద్దతు ఇచ్చినందుకు బీసీ జేఏసీ చైర్మన్ పుప్పాల లింబాద్రి కృతజ్ఞతలు తెలిపారు .

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోరాడితే పోయేది లేదు బానిస సంకెళ్లు తప్ప మా వాటా మాకెంతో అనే నినాదంతో శనివారం మెట్పల్లి పట్టణంలో అన్ని రాజకీయ పార్టీల నాయకులు కార్యకర్తలు బైక్ ర్యాలీ నిర్వహించి నిబంధన విజయవంతం చేశారు తెలంగాణలో బీసీలు సుమారు 55 శాతం ఉంటే వారికి కేవలం స్థానిక సంస్థల ఎన్నికల్లో 27 శాతం రిజర్వేషన్లు కల్పించడం బాధాకరమని మా వాటా మాకేంతో అనే నినాదంతో ఉద్యమాలు చేస్తామని తెలిపారు ప్రధానమంత్రి వెంటనే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేలా పార్లమెంటులో వెంటనే చట్టం తీసుకురావాలని చట్టసభలలో బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని కోరారు తెలంగాణ ఏర్పాటు కొరకు తెలంగాణ ఏర్పాటు కొరకు బడుగు బలహీన వర్గాల ప్రజలు ఏ విధంగానైతే సకలజనుల సమ్మెలో పాల్గొన్నారు భవిష్యత్తులో బీసీ రిజర్వేషన్ల కొరకు శాంతియుతంగా ఉద్యమాలు చేయడానికి అన్ని వర్గాల ప్రజలు అన్ని రాజకీయ పార్టీలు మద్దతు తెలపాలని కోరారు ఇట్టి బంధు కార్యక్రమంలో బీసీ నాయకులు కన్వీనర్ తోట అంజయ్య నాయకులు బొమ్మన శంకర్ నల్ల వెంకటేశ్వర్లు దోమకొండ రమేష్ దేవేందర్ రమేష్ యాదవ్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు కాంగ్రెస్ పార్టీ నాయకులు కొమిరెడ్డి విజయ్ ఆజాద్ చంద్రశేఖర రావు బొడ్డ రమేష్ ఆకుల ప్రణయ్ సుఖేందర్ గౌడ్ ఆకుల హనుమాన్లు వడ్డేపల్లి శ్రీనివాస్ భక్తుల లక్ష్మణ్ ఉస్మాన్ జట్టిలింగం ఆత్మ లింగారెడ్డి షాకీర్ బొడ్ల ఆనంద్ యమ రాజయ్య ఎర్రోళ్ల హనుమాన్లు వందలాదిమంది నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ సిటిజన్స్ ఆధ్వర్యంలో దీపావళి వస్త్రాల పంపిణీ...



జగిత్యాల అక్టోబర్ 18 (వుదయం ప్రతినిధి) తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ ఆధ్వర్యంలో పేద మహిళలు 12 మందికి దీపావళి కానుకలుగా నూతన వస్త్రాలు దుప్పట్లు జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ చేతుల మీదుగా అందజేసి వారిని సన్మానించారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరీశెట్టి విశ్వనాథం ఉపాధ్యక్షులు పిసి హన్మంత్ రెడ్డి. కోశాధికారి వెల్ముల ప్రకాష్ రావు మానాల కిషన్ సింగం గంగాధర్ గంగం జలజ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా సమాచార పౌరసంబంధాల అధికారిగా బాధ్యతలు స్వీకరించిన జెడ్పి డిప్యూటీ సిఈవో పి నరేష్



జగిత్యాల అక్టోబర్ 18 (వుదయం ప్రతినిధి) జగిత్యాల జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ ఆదేశాల మేరకు కలెక్టరేట్ లో గల జిల్లా సమాచార పౌరసంబంధాల కార్యాలయంలో శనివారం రోజున పూర్తి అదనపు బాధ్యతలను స్వీకరించిన జెడ్పి డిప్యూటీ సిఈవో పల్లికొండ నరేష్.

# మక్కల కొనుగోలు కేంద్రాన్ని పరిశీలన...

**- జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్**



కోరుట్ల అక్టోబర్ 18 (వుదయం ప్రతినిధి) శనివారం ఇబ్రహీంపట్నం మండలంలో వ్యవసాయ మార్కెట్లోని మక్కల కొనుగోలు కేంద్రాన్ని శనివారం జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ పర్యవేక్షించారు మొక్కజొన్న రైతుల కొనుగోలు సమస్యలను నేరుగా రైతులను అడిగి తెలుసుకుని పలు సూచనలు చేశారు ధరల గురించి వివరాలను అడిగి తెలుసుకున్నారు రైతులు తేమ శాతం 14 శాతం ఉండే విధంగా చూసుకోవాలని సూచించారు రైతులకు ఇబ్బందులు కలుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు ఈ కార్యక్రమంలో మెట్ పెల్లి ఆర్డీవో శ్రీనివాస్ ఎమ్మార్వో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# అరుణోదయ వైభవం-2025 స్వాగత వేడుకలు...




కోరుట్ల అక్టోబర్ 18 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ శ్రీ అరుణోదయ డిగ్రీ కళాశాల సీనియర్ విద్యార్థిని విద్యార్థులు జూనియర్ విద్యార్థిని విద్యార్థులకు స్వాగత వేడుకలు అరుణోదయ వైభవం-2025 కార్యక్రమాన్ని నిర్వహించారు ఈసందర్భంగా ట్రాస్మా అధ్యక్షులు ఎంఎ భారీ మాట్లాడుతూ మనకు జన్మనిచ్చిన తల్లిదండ్రులకు గౌరవం ఇవ్వాలని తెలియజేశారు విద్యార్థులు టెక్నాలజీని వాడుకొని ప్రస్తుత సమాజంలో పోటీ తత్వం నేర్చుకొని ఉద్యోగాలు సాధించాలని కళాశాల కరస్పాండెంట్ పోతాని ప్రవీణ్ కుమార్ తెలియజేశారు ఈకార్యక్రమంలో ట్రాస్మా అధ్యక్షులు కేరళ హై స్కూల్ కరస్పాండెంట్ ఎంఎ భారీ లిటిల్ జీనియస్ కరస్పాండెంట్ ట్రస్మా జనరల్ సెక్రెటరీ బండి మహదేవ్ మాస్ట్రో విద్యా సంస్థల చైర్మన్ ఆకుల రాజేష్ శ్రీ అరుణోదయ డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ పోతాని ప్రవీణ్ కుమార్ ప్రిన్సిపాల్ నవీన్ కుమార్ కళాశాల డైరెక్టర్లు కోడెల రాజేంద్రప్రసాద్ కొత్త రాజు తదితరులు పాల్గొన్నారు.

# గోశాల నిర్మాణానికి భూమి పూజ...

**- కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు**



కోరుట్ల అక్టోబర్ 18 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణంలో గల అతి పురాతనమైన శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ గోమాతల కొరకు శనివారం ఆలయ ప్రాంగణంలో షెడ్డు నిర్మాణానికి ఆలయ ప్రధానార్చకులు బీర్నంది నర్సింహాచారి ప్రత్యేక పూజలు చేపట్టగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు చేతుల మీదుగా భూమి పూజ నిర్వహించారు అనంతరం ఆయన మాట్లాడుతూ గో సంరక్షణ అనేది చాలా ముఖ్యమని గోవులను సంరక్షించడమే కాకుండా గోపూజ చేస్తే ముక్కోటి దేవతల పూజ చేసినట్లేనని తెలిపారు ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జువ్వాడి నర్సింగరావు తోపాటు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ అధ్యక్షులు కార్యవర్గ సభ్యులు అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి భవన నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలి...

**- ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలి...**

**- జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్**



కోరుట్ల అక్టోబర్ 18 (వుదయం ప్రతినిధి) మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా మంజూరైన అంగన్వాడీ భవన నిర్మాణ పనులను పూర్తి చేయాలి జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ తెలిపారు ఇందిరమ్మ ఇండ్ల మంజూరైన లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్ల పనులను వేగవంతంగా పూర్తి చేయాలి జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ సూచించారు జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం డబ్బా వర్షకొండ గ్రామంలో అంగన్వాడి స్కూల్ భవన నిర్మాణం కొరకు ఏర్పాటు చేసిన భూ స్థలంలో నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు అనంతరం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ పరిశీలించారు శనివారం జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం డబ్బా వర్షకొండ గ్రామంలో (ఈజీఎస్) మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా మంజూరైన అంగన్వాడీ పనులను నాణ్యతగా వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ అధికారులను ఆదేశించారు ఇబ్రహీంపట్నం మండలం లోని డబ్బా వర్షకొండ గ్రామంలో లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్ల పనులను వేగవంతంగా పూర్తి చేసుకోవాలని సూచించారు గ్రామంలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల పనులు ప్రారంభించని వారు ఉంటే వెంటనే ప్రారంభించాలని తెలిపారు ఇండ్ల పనులు ప్రారంభం చేయనటువంటి లబ్ధిదారులకు రెండు మూడు నోటీసులు అందించి అర్హులైన వారికి కేటాయించాలని జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మెట్ పెల్లి ఆర్డీవో శ్రీనివాస్ హౌసింగ్ పిడి ప్రసాద్ ఎంపీడీవో తహసిల్దార్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# బీసీ బిల్లును ఆమోదింప చేద్దాం...

**- బీసీ బిల్ కు నిరసనగా బీసీ బంద్ విజయవంతం...**

**- బీసీ బంద్ లో పాల్గొన్న జువ్వాడి నర్సింగరావు**





కోరుట్ల అక్టోబర్ 18 (వుదయం ప్రతినిధి) కోరుట్ల నియోజకవర్గ పరిధిలోని మెట్పల్లి కోరుట్ల పట్టణాల్లో బిసి సంఘాల జేఏసి ఇచ్చిన పిలుపు మేరకు వారి మద్దతుగా నిర్వహించిన బీసీ బంద్ లో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి నిరసన వ్యక్తం చేసిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ఇట్టి బంద్ సందర్భంగా అఖిలపక్షం ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు.

ఇట్టి బైక్ ర్యాలీలో జువ్వాడి నర్సింగరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ బిసి రిజర్వేషన్ లో బిల్లులను రెండు చట్ట సభల్లో ఆమోదం తెలిపి గవర్నర్ కు పంపించగా ఆమోదం తెలుపక పోవడం తో సుప్రీంకోర్టు హై కోర్టులను ఆశ్రయించ వలసి వస్తుందని తెలిపారు అంతేకాకుండా రాష్ట్రంలో ఎనిమిది మంది బీజేపీ ఎంపీలు ఉన్నా రిజర్వేషన్లపై ప్రధాని మోడీ దగ్గర ఎందుకు మాట్లాడలేకపోతున్నారని ప్రశ్నించారు.

బీజేపీ ఎంపీలు ఇక్కడ “సై” అంటూనే ఢిల్లీకి వెళ్ళాక ‘‘నై’’ అంటున్నారని తీవ్రంగా విమర్శించారు బీసీ బిడ్డల నోటి వద్దకు వచ్చిన బుక్కను తీసివేయవద్దని కోరుతున్నామన్నారు. అలాగే ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద బీసీ సంఘాల పోరాటానికి బీఆర్ఎస్ నేతలు మద్దతు ఇవ్వలేకపోవడం దురదృష్టకరమని వ్యాఖ్యానించారు బిసి బిల్లుకు మద్దతుగా బీజేపీకి వ్యతిరేకంగా మాట్లాడలేని బీఆర్ఎస్ నేతలు ఇప్పటికైనా బీసీ బిల్లుకు అనుకూలంగా స్పష్టమైన వైఖరి వెల్లడించాలని జువ్వాడి నర్సింగరావు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావు తోపాటు వివిధ సంఘాల నేతలు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కథలాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్వచ్ఛందంగా బందు పాటించిన మండల కేంద్రం



కోరుట్ల అక్టోబర్ 18 (వుదయం ప్రతినిధి) బీసీ సంఘాల జేఏసీ ఇచ్చిన పిలుపు మేరకు వారికి మద్దతుగా చిత్తశుద్ధితో బందు పాటించాలన్న కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆదేశాలతో కథలాపూర్ మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ స్వచ్ఛంద బందు నిర్వహించారు ఈ సందర్భంగా కథలాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాయితి నాగరాజ్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి అజీమ్ రాష్ట్ర పీసీసీ కార్యవర్గ సభ్యులు తొట్ల అంజయ్య అలాగే జగిత్యాల జిల్లా బీసీ సంఘం అధ్యక్షులు యాగండ్ల రమేష్ గౌడ్ లు మాట్లాడుతూ జనాభా ప్రాతిపదికన బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ కాంగ్రెస్ పార్టీ చిత్త శుద్ధితో ప్రకటించిందని దీనికి బిజెపి నేతలు రాష్ట్రంలో మద్దతు పలుకుతున్నామని చెబుతూనే కేంద్రంతో ఇట్టి విషయంపై నోరు విప్పకపోవడం వారి చిత్త శుద్ధికి నిదర్శనమని అలాగే టిఆర్ఎస్ పార్టీ వారు గతంలో 32 శతంగా ఉన్న బీసీ రిజర్వేషన్ ని 23 శాంతంగా ఇచ్చారు వారు కేంద్ర ప్రభుత్వానికి ఒత్తిడి తీసుకొచ్చే విధంగా ఎలాంటి కార్యక్రమాలు ఇప్పటి వరకు చేయకపోవడం నిజంగా సిగ్గుచేటని ఈ రెండు పార్టీలు బీసీ లను తమ ఓటు బ్యాంకు గానే చూస్తున్నది తప్ప వారి జనాభా నిష్పత్తి ప్రకారం వారికి హక్కులు కల్పించాలని భావన ఏమాత్రం లేదని బడుగు బలహీన వర్గాల పక్షాన ఎప్పుడూ కాంగ్రెస్ పార్టీ ఆపన్న హస్తంగా నిలబడుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో కథలాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పుంద్ర నారాయణరెడ్డి చేనేత రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పులి హరి ప్రసాద్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెలిచాల సత్యనారాయణ ఎస్సీ సెల్ పంబాల శంకర్ బీసీ సెల్ లింగ గౌడ్ పంజాల సత్యనారాయణ భూపెల్లి లక్ష్మీనర్సయ్య భూపెల్లి సాయబు లవన్ కుమార్ ఎండి మోయిద్దీన్ భూపెల్లి రాజా గంగారం తిరుపతి అలాగే మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు బీసీ సంఘాల నాయకులు ఈ బందులో పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన ఇంచార్జి డిపిఆర్వో పి నరేష్



జగిత్యాల అక్టోబర్ 18 (వుదయం ప్రతినిధి) కలెక్టరేట్లోని కలెక్టర్ కార్యాలయంలో జిల్లా సమాచార పౌరసంబంధాల ఇంచార్జి అధికారిగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా శనివారం జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ ను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్క అందించిన జెడ్పి డిప్యూటి సీఈవో పల్లికొండ నరేష్.

# బీసీ వర్గాలను మోసం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం

### -42 శాతం బీసీ రిజర్వేషన్ పై కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది



సిద్దిపేట: 18 అక్టోబర్ (వుదయం ప్రతినిధి): 42% బీసీ రిజర్వేషన్లపై కేంద్రానికి ఏమాత్రం చిత్తశుద్ధి కనిపిస్తలేదు, బీసీ కుల వర్గాలకు న్యాయం చేయలేని సమర్థంగా బిజెపి నిలిచిందని పేర్కొంటూ జిల్లా పట్టణంలో శనివారం బైకుపై ర్యాలీగా బయలుదేరుతూ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బీసీ జీఏసీ ఇచ్చిన బంద్ కు కాంగ్రెస్ పార్టీ మద్దతుగా నిలుస్తూ...బీసీ వర్గాలకు న్యాయం చేయాలని బందుకు పిలుపునిచ్చిన కాంగ్రెస్ పార్టీ సిద్ధిపేట నియోజకవర్గం ఇంచార్జ్ పూజల హరికృష్ణ, పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ అధ్యక్షతలో కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటికైనా కండ్లు తెరుచుకొని బీసీ రిజర్వేషన్ బిల్లును అమలు చేయాలని డిమాండ్ చేస్తూ... ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేవలం ఓట్ల కోసమే హిందుత్వం పేరిట బీసీలను వాడుకుంటుంది అని బీసీలపైన బీజేపీకి ప్రేమ లేదు అని అన్నారు. బీసీలు అభివృద్ధి చెందాలని కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 42 శాతం రిజర్వేషన్ ను ప్రవేశపెట్టారు అని అన్నారు. కానీ బీసీ బిల్లును బీజేపీ అడ్డుకుంటుంది అని అన్నారు. దీనిపై ప్రజలు బీసీ కులభాందవులు బీజేపీని నిలదీయాలి అని అన్నారు. కేంద్ర బీజేపీ మోడీ బిల్లు అమలు చేయకపోతే ఆయనను గద్దె దించాలి అని వచ్చే ఎన్నికల్లో రాహుల్ గాంధీని దేశ ప్రధానిగా చేసి బిసి బిల్లును అమలు చేసుకుందాం అని అన్నారు. బిసి రిజర్వేషన్ పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన డిక్లరేషన్ కు కట్టుబడి ఉన్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ముద్దం లక్ష్మి గంప మహేందర్ రావు బొమ్మల యాదగిరి గ్యాదారి మధు ఖలీముద్దీన్ మార్గ సతీష్ గౌడ్ గోపికృష్ణ దాస్ అంజయ్య గయాజుద్దీన్. రాషద్ లతీఫ్ సాయి ప్రతాప్ సలీం తదితరులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## లక్షెట్టిపేటలో బీసీ సంఘాల బంద్ విజయవంతం



బంద్ తో నిర్మానుష్యంగా మారిన బస్టాండ్

లక్షెట్టిపేట, అక్టోబర్ 18 (వుదయం ప్రతినిధి): స్థానిక ఎన్నికల్లో 42శాతం బీసీ రిజర్వేషన్ల కోసం బీసీ సంఘాల జేఏసీ చేపట్టిన బంద్ శనివారం లక్షెట్టిపేటలో విజయవంతం అయింది. అంబేద్కర్ చౌరస్తా వద్ద ఐక్య బీసీ సంఘాల నాయకులు అంబేద్కర్ విగ్రహం వద్ద రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీసీ నాయకులు మాట్లాడుతూ బీసీలకు 42 % చట్టసభల్లో సముచిత స్థానాన్ని కల్పించాలన్నారు. అనంతరం పలు పార్టీల నాయకులు మాట్లాడుతూ.. రాజ్యాంగం ప్రసాదించిన హక్కులు బీసీ లకు అందటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అంబేద్కర్ ఎంతో ముందు చూపు రాజ్యాంగంలో మెజారిటీ ప్రజలకు న్యాయం చేయాలని రిజర్వేషన్స్ కల్పిస్తే కొందరు అడ్డు పడటం అన్యాయమని వివరించారు. బందులో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా సీఐ రమణ మూర్తి, ఎస్సై సురేష్ లు బందోబస్త్ నిర్వహించారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు ఆరీఫ్, అశోక్, బియ్యాల తిరుపతి, బీజేపీ నాయకులు ముత్తే సత్తయ్య, బీ ఆర్ ఎస్ నాయకులు పాదం శ్రీనివాస్, అంకతి రమేష్, బీసీ ప్రజాసంఘాల కన్వీనర్ కళ్యాణం రవి, కుల సంఘాల నాయకులు అంకతి కిషన్, మాజీ రైతు సమితి అధ్యక్షులు చుంచు తిరుపతి, అంబేద్కర్ సంఘం నాయకులు చిప్పకుర్తి నారాయణ, తొగరి రాజు, మాలం చిన్నయ్య, పెద్ద మొత్తంలో పలు పార్టీల నాయకులు, కార్యకర్తల పాల్గొన్నారు.

## మైనారిటీ హాస్టల్లను ఆకస్మిక తనిఖీ

### జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి వి.శ్రీనివాస్



(గద్వాల అక్టోబర్18 వుదయం ప్రతినిధి): జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో గద్వాల పట్టణంలోని మైనారిటీ పాఠశాల మరియు కళాశాలను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి వి.శ్రీనివాస్. పాఠశాల కళాశాలోని విద్యార్థులతో మాట్లాడుతూ లక్ష్యంతో చదివి ఉన్నత స్థాయికి వెళ్లాలని తల్లిదండ్రులకు కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. బాల్యవివాహాల చట్టాల గురించి లైంగిక వేధింపులు పోక్సో చట్టాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు మెనూ ప్రకారం భోజన పథకం ఆహార నాణ్యతను పరిశీలించారు. విద్యార్థుల సదుపాయాలను పరిశీలించారు. ఏవైనా సమస్యలు జిల్లా న్యాయధికార సంస్థ ఉచిత సేవ నెంబర్ కు15100 చైల్డ్ హెల్ప్ లైన్ 1098 సమాచారం అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్స్ వి. రాజేందర్ బి. శ్రీనివాసులు, లక్ష్మణస్వామి చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి జయన్న, పద్మ పాల్గొన్నారు.

## గజ్వేల్ ప్రజ్ఞాపూర్ లో హెూరాహెూరీగా పద్మశాలి సంఘం ఎన్నికల ప్రచారం



గజ్వేల్‌బీ 18 అక్టోబర్ (వుదయం ప్రతినిధి): సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ పద్మశాలి సంఘం ఎన్నికలు రసవత్తరంగా కొనసాగుతున్నాయి శనివారం పద్మశాలి సంఘం అధ్యక్షుడు గా పోటీ చేస్తున్న బొల్లి బత్తుల దేవదాస్ ప్యానల్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మశాలి సంఘం సీనియర్ నాయకులు తలకొక్కుల మధు సూధన్, గాడిపల్లి బలరాం మాట్లాడుతూ పద్మశాలి సంఘం సమాజం అభివృద్ధి కోసం,మార్పు కోసం అనే ట్యాగ్ లైన్ తో మీ ముందుకు వస్తున్న రిటైర్డ్ టీచర్ బోలిబొత్తుల దేవదాస్ ప్యానల్ వారికి కుర్చీ గుర్తుకు ఓటు వేసి వారు అఖండ విజయం సాధించే విధంగా కృషి చేయాలని పద్మశాలి సమాజానికి పిలుపు ఇచ్చారు, యువత తులుసుకుంటే సాధించలేనిది ఏమి లేదని పద్మశాలి సమాజం అభివృద్ధి కోసం ముందుకు వస్తున్న బొల్లి బత్తుల దేవదాస్ ప్యానల్ కు ఓటు వేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ దాస్, భాస్కర్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

## జిమ్‌లలో కొత్త దందా..

### 'ఇంజెక్షన్లు'తో బాడీ బిల్డింగ్.. డీసీఏ దాడులతో గుట్టురట్టు



హైదరాబాద్: నగరంలోని పలు జిమ్‌లలో బాడీ బిల్డింగ్ కోసం అక్రమంగా మెఫెంటెర్మైన్ సల్ఫేట్ ఇంజెక్షన్లు వినియోగిస్తున్న ఉదంతం వెలుగు చూసింది. తాజాగా తెలంగాణలోని డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ (డీసీఏ)సికింద్రాబాద్‌లోని నామాలగుండుకు చెందిన ఎం. నరేష్ అనే వ్యక్తి అక్రమంగా నిల్వ చేసిన కార్డియాక్ స్టిమ్యులెంట్ మందులను స్వాధీనం చేసుకుంది. ఈ కేటగిరిలోని టెర్మిన్ ఇంజెక్షన్లు, టెర్మివా ఇంజెక్షన్లు (మెఫెంటెర్మైన్ సల్ఫేట్ ఇంజెక్షన్లు)ను స్వాధీనపరుచుకుంది. జిమ్‌లలో బాడీబిల్డింగ్ కోసం వచ్చేవారికి ఈ మందులను చట్టవిరుద్ధంగా విక్రయిస్తున్నారని వెల్లడయ్యింది. ఖార్కానా పోలీసుల నుండి అందిన సమాచారం ఆధారంగా సికింద్రాబాద్ జోన్‌లోని డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ అధికారులు సికింద్రాబాద్‌లోని నామాలగుండులో ఉంటున్న ఎం నరేష్ ఇంటిపై దాడిచేశారు. ఇతను లైసెన్స్ లేకుండా ఔషధాలు విక్రయిస్తున్నాడని సమాచారం.

## సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలను సందర్శన

### - సిద్దిపేట జిల్లా అడిషనల్ కలెక్టర్ గరీమ అగ్రవాల్



సిద్దిపేటబీ 18 అక్టోబర్ (వుదయం ప్రతినిధి): సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలను సిద్దిపేట జిల్లా అడిషనల్ కలెక్టర్ గరీమ అగ్రవాల్ శనివారం సిద్దిపేట జిల్లాలో చేర్యాల మండలం గురుకుల బాలుర మరియు బాలికల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలను సందర్శించారు. ఐదవ తరగతి నుండి 9వ తరగతి వరకుమిగిలిన సీట్లకు నిర్వహించిన కౌన్సిలింగ్ అడ్మిషన్స్ నిర్వహించడం జరిగింది. జిల్లావ్యాప్తంగా దాదాపు 800 పైచిలుకు విద్యార్థులు పాల్గొని సీట్లు పొందడం జరిగింది. ఈ కార్యక్రమంలో జోనల్ అధికారి ప్రత్యూష మరియు జిల్లా సమన్వయ అధికారి పోలోజు నరసింహ చారి మరియు పాఠశాలల ప్రిన్సిపల్స్ పాల్గొన్నారు. ఈ అడ్మిషన్స్ లో పాల్గొన్న విద్యార్థులు మరియు తల్లిదండ్రులు ఎంతో ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## తండ్రిని చంపిన కొడుకు



జన్నారం, అక్టోబర్ 18(వుదయం విలేకరి) జన్నారం మండలంలోని సేవాదాస్ నగర్ లో దారుణం చోటుచేసుకుంది. శనివారం మధ్యాహ్నం జాదవ్ శంకర్ నాయక్ (50)ను ఆయన కొడుకు నూర్సింగ్ మద్యానికి బానిసై గొడ్డలితో తలపై నరికి హత్య చేసినట్లు ఎస్సై గొల్లపెల్లి అనూష తెలిపారు. ఈ సంఘటనతో స్థానికులు ఒక్కసారిగా భయాందోళనకు గురయ్యారు. స్థానిక పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని డాగ్ స్క్వాడ్ తో పూర్తి వివరాలు సేకరిస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు. మృతునికి ఇద్దరు కుమార్తెలు ఓ కుమారుడు ఉన్నారు.

## భారతీయ జనతా పార్టీలో చేరిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



ఆసిఫాబాద్ అక్టోబర్ 18 (వుదయం ప్రతినిధి): కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో శనివారం రోజు సిర్పూర్ మండలం చీలపెల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు భారతీయ జనతా పార్టీలో చేరారు. వీరికి సిర్పూర్ శాసన సభ్యులు డా. పాల్వాయి హరీష్ బాబు భారతీయ జనతా పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ బలోపేతం కోసం ప్రతి ఒక్కరూ నడుంబిగించి పని చేయాలని తెలిపారు.

## కోడలిని హత్య చేసిన మామ



ఆసిఫాబాద్ అక్టోబర్ 18 (వుదయం ప్రతినిధి): మహిళ దారుణ హత్యకు గురైనట్లు కాగజ్ నగర్ డీఎస్పీ వాహిదోద్దిన్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం. దహెగాం మండలంలోని గెర్రే గ్రామానికి చెందిన సత్యయ్యకు తన కుమారుడు కుమార్ ప్రేమ వివాహం చేసుకున్నాడని ఇష్టం లేని పెళ్లి చేసుకున్నాడని కారణంతో కోడలు రాణి (శ్రావణి )ని మామ గొడ్డలితో హత్య చేసాడని తెలియజేసారు. మృతురాలు తండ్రి చెన్నయ్య ఇచ్చిన పిర్యాదుమేరకు సత్యయ్య, కుమార్, కవితపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు డీఎస్పీ తెలిపారు. ఆయనతో పాటు సీఐ కుమారస్వామి, పెంచికల్ పేట్ మండల ఎస్ ఐ అనిల్, దహెగాం తహసీల్దార్ మునవీర్ షరీఫ్ తదితరులు ఉన్నారు.

## బీసీ బందు విజయవంతం



ఆసిఫాబాద్ అక్టోబర్ 18 (వు దయం ప్రతినిధి): కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని బిసి సంఘాలు ఇచ్చిన పిలుపుమేరకు శనివారం చేపట్టిన బిసి బంద్ విజయవంతమైంది. ఆసిఫాబాద్, సిరిపూర్ నియోజకవర్గాల్లోని మండలాల్లో బంద్ సందర్భంగా వ్యాపారులు స్వచ్ఛందంగా బందులో పాల్గొన్నారు. ఆర్టీసీ బస్సులు నడపకపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు. ప్రైవేట్ విద్యాసంస్థలు బంద్ పాటించాయి. బీసీ సంఘాల పిలుపుమేరకు బందుకు బిజెపి, టిఆర్ఎస్, ఎమ్మార్పీఎస్ ,సిపిఎం ,సిపిఐ పార్టీలతోపాటు అధికార కాంగ్రెస్ పార్టీ కూడా మద్దతు ప్రకటించింది. ఈ కార్యక్రమంలో ఆయా పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## బీసీ బందు విజయవంతం

### -బిసి, ప్రజాసంఘాల నాయకులు




హుస్నాబాద్,అక్టోబర్ 18 (వుదయం ప్రతినిధి): బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా బీసీ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన బీసీ బంద్ విజయవంతమైంది. శనివారం రోజున ఉదయమే నాలుగున్నర గంటలకు బీసీ సంఘాల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు,ఆల్ పార్టీ నాయకులు పట్టణంలోని బస్ డిపోకు చేరుకుని బస్సులు బయటకు రాకుండా అడ్డుకున్నారు. అనంతరం పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా నుండి మల్లె చెట్టు మీదుగా అనభేరి చౌరస్తా నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ సంఘాల నాయకులు మాట్లాడుతూ అగ్రవర్ణాలకు ఒక నీతి, బడుగు బలహీన వర్గాలకు మరొక నీతి అన్న చందంగా పాలకులు వ్యవహరిస్తున్నారని, వర్ణాలు ఎలాంటి దారుణ లేకుండా ఆందోళన లేకుండా రాస్తారోకో లేకుండా పది శాతం రిజర్వేషన్లపై చట్టం చేసి అమలు చేశారని అన్నారు. ఉత్పత్తి కులాలకు మెజార్టీ 42 శాతం రిజర్వేషన్లు కల్పించడానికి ద్వంద నీతిని అవలంబిస్తున్నారని మండిపడ్డారు. బీసీల రిజర్వేషన్ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుపై కట్టుబడి ఉండాలని డిమాండ్ చేశారు. కేంద్రంలోని బిజెపి పాలకులు జీవో నెంబర్ 9వ షెడ్యూల్ సవరించి, రాజ్యాంగం కల్పించిన ప్రాతినిధ్యపు హక్కులు అందేలా చూసి బీసీల ఆత్మగౌరాన్ని పెంచాలని డిమాండ్ చేశారు. లేనియెడల మరోసారి మిలియన్ మార్చ్ సకల సమ్మె చూడవలసి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసీ ప్రజా సంఘాల నాయకులు మేకల వీరన్న యాదవ్, పచ్చిమట్ల రవీందర్ గౌడ్, కేడం లింగమూర్తి, బొలిశెట్టి శివయ్య, ఆకుల వెంకన్న, బుఖ్య సంపత్ నాయక్, ఎండి అన్వర్, అక్కు శ్రీనివాస్, చిత్తారి రవీందర్, బత్తుల శంకర్ బాబు, వెన్న రాజు, బూరుగు కృష్ణస్వామి, బిక్యానాయక్, తోడేటి రమేష్, వెల్దండి రాజేంద్రప్రసాద్, వడ్డేపల్లి వెంకటరమణ, బోల్లి శ్రీనివాస్, వెంకన్న, నాంపల్లి సమ్మయ్య ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## డీపీఆర్వో నియామకం పట్ల టియుడబ్ల్యూజే హర్షం



జగిత్యాల అక్టోబర్ 18(వుదయం ప్రతినిధి) గత కొంతకాలంగా జిల్లాలో పౌర సంబంధాల అధికారి పోస్టు ఖాళీగా ఉండగా శనివారం జెడ్పి డిప్యూటీ సీఈవో పల్లికొండ నరేష్ ను నూతన డిపిఆర్ఓ గా పూర్తి అదనపు బాధ్యతలతో నియమిస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేయడం పట్ల టియుడబ్ల్యూజే ఐజేయు జిల్లా శాఖ అధ్యక్ష కార్యదర్శులు చీటి శ్రీనివాసరావు బెజ్జంకి సంపూర్ణ చారి లు హర్షం వ్యక్తం చేశారు. %శ్రీ% ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 5 రోజుల క్రితం రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను ఐజేయు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చీటి శ్రీనివాసరావు సంపూర్ణ చారి ఉపాధ్యక్షులు గడ్డల హరికృష్ణ కార్యవర్గ సభ్యురాలు పవిత్ర సీనియర్ రిపోర్టర్ మదన్మోహన్ రాజు తదితరుల తో ధర్మపురి క్యాంపు కార్యాలయంలో కలిసి డిపిఆర్ఓ ను నియమించాలని విజ్ఞప్తి చేయడం జరిగిందని తెలిపారు జిల్లాలో పౌర సంబంధాల అధికారి పోస్టు ఖాళీగా ఉండడంతో ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు పత్రికల ద్వారా ప్రజలకు పూర్తి స్థాయిలో అందడం లేదని అదే విధంగా అధికారిక కార్యక్రమాల్లో పాల్గొనే మంత్రులు ఇతర అధికారుల సమాచారం కూడా పాత్రికేయులకు సరైన సమయంలో చేరడం లేదని మంత్రి లక్ష్మణ్ కుమార్ దృష్టికి తీసుకు వెళ్ళడం జరిగిందన్నారు స్పందించిన మంత్రి అప్పటికప్పుడు జిల్లా కలెక్టర్ తో ఫోన్లో మాట్లాడి వారం రోజుల్లో కొత్త డిపిఆర్ఓ నియామకాన్ని చేపడుతామని ఇచ్చిన హామీ మేరకు ఈ నియామకం చేపట్టడం పట్ల హర్షం

వ్యక్తం చేశారుడీపీఆర్వో నియామకం పట్ల టియుడబ్ల్యూజే హర్షం జగిత్యాల అక్టోబర్ 18(వుదయం ప్రతినిధి) గత కొంతకాలంగా జిల్లాలో పౌర సంబంధాల అధికారి పోస్టు ఖాళీగా ఉండగా శనివారం జెడ్పి డిప్యూటీ సీఈవో పల్లికొండ నరేష్ ను నూతన డిపిఆర్ఓ గా పూర్తి అదనపు బాధ్యతలతో నియమిస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేయడం పట్ల టియుడబ్ల్యూజే ఐజేయు జిల్లా శాఖ అధ్యక్ష కార్యదర్శులు చీటి శ్రీనివాసరావు బెజ్జంకి సంపూర్ణ చారి లు హర్షం వ్యక్తం చేశారు. %శ్రీ% ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 5 రోజుల క్రితం రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను ఐజేయు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చీటి శ్రీనివాసరావు సంపూర్ణ చారి ఉపాధ్యక్షులు గడ్డల హరికృష్ణ కార్యవర్గ సభ్యురాలు పవిత్ర సీనియర్ రిపోర్టర్ మదన్మోహన్ రాజు తదితరుల తో ధర్మపురి క్యాంపు కార్యాలయంలో కలిసి డిపిఆర్ఓ ను నియమించాలని విజ్ఞప్తి చేయడం జరిగిందని తెలిపారు జిల్లాలో పౌర సంబంధాల అధికారి పోస్టు ఖాళీగా ఉ ఒడడంతో ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు పత్రికల ద్వారా ప్రజలకు పూర్తి స్థాయిలో అందడం లేదని అదే విధంగా అధికారిక కార్యక్రమాల్లో పాల్గొనే మంత్రులు ఇతర అధికారుల సమాచారం కూడా పాత్రికేయులకు సరైన సమయంలో చేరడం లేదని మంత్రి లక్ష్మణ్ కుమార్ దృష్టికి తీసుకు వెళ్ళడం జరిగిందన్నారు స్పందించిన మంత్రి అప్పటికప్పుడు జిల్లా కలెక్టర్ తో ఫోన్లో మాట్లాడి వారం రోజుల్లో కొత్త డిపిఆర్ఓ నియామకాన్ని చేపడుతామని ఇచ్చిన హామీ మేరకు ఈ నియామకం చేపట్టడం పట్ల హర్షం వ్యక్తం చేశారు

## కిసాన్ యాప్ అవగాహన పోస్టర్ విడుదల



లక్షెట్టిపేట, అక్టోబర్ 18 (వుదయం ప్రతినిధి): పట్టణంలోని స్థానిక వ్యవసాయ కార్యాలయం వద్ద పత్తి కొనుగోలు మొబైల్ యాప్ పోస్టర్లను జిల్లా వ్యవసాయ సంచాలకులు కృష్ణ శనివారం విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు...ఈ యాప్ పత్తి కొనుగోలు ప్రక్రియను సులభతరం చేయడానికి, రైతుల నమోదు స్లాట్ బుకింగ్‌ను తప్పనిసరి చేయడానికి ఉద్దేశించబడిందన్నారు. రైతులు సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రానికి పత్తిని అమ్ముకాలు చేయాలంటే కపాస్ కిసాన్ యాప్ ద్వారానే చేపడతారని దీని కొరకు ప్రతి రైతు యాప్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకొని స్లాట్ బుక్ చేసుకోవాలని తెలిపారు. వ్యవసాయ విస్తరణాధికారులు గ్రామాలకు వచ్చినప్పుడు పత్తి సాగు చేసిన రైతులు యాప్పై అవగాహన కల్గి ఉండాలని, మొబైల్ నంబర్ సరిగా ఉన్నదా అని తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి శ్రీకాంత్, విస్తరణాధికారులు పాల్గొన్నారు.

## తెలంగాణ బీజేపీ ఎంపీలు రాజీనామా చేస్తే బీసీ బిల్లు నడుచుకుంటూ వస్తది

**హంతకులే సంతాపం తెలిపినట్టుగా కాంగ్రెస్, బీజేపీల తీరు**
**బీసీ రిజర్వేషన్ల పెంపు కోసం తెలంగాణ సాధన తరహా ఉద్యమం చేస్తాం**
**బీజేపీ ఎంపీలు పదవులకు రాజీనామా చేయకుంటే వారి ఇండ్లను ముట్టడిస్తాం**
**రాజకీయ సంక్షోభం సృష్టిస్తేనే బీసీల రిజర్వేషన్ల పెంపు**
**తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత**
**బీసీల బంద్ కు తెలంగాణ జాగృతి సంపూర్ణ మద్దతు.. ఖైరతాబాద్ చౌరస్తాలో మానవహారం**



"దొంగ జీవోలు ఇచ్చిన కాంగ్రెస్, బీసీ బిల్లును పాస్ చేయించాల్సిన బీజేపీ పార్టీలు బంద్ కు మద్దతు తెలపడం అంటే హంతకులే వచ్చి నివాళులు అర్పించినట్టు ఉంది.. తెలంగాణ బీజేపీ ఎంపీలు రాజీనామా చేస్తే బీసీ బిల్లు నడుచుకుంటూ వస్తది. రాజకీయ సంక్షోభం సృష్టిస్తేనే బీసీల రిజర్వేషన్ల పెంపు సాధ్యమవుతుంది" అని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ల సాధన కోసం తెలంగాణ బీసీ జేఏసీ పిలుపునిచ్చిన బంద్ కు కవిత మద్దతు ప్రకటించారు. తెలంగాణ జాగృతి, యూపీఎఫ్ నాయకులతో కలిసి శనివారం ఉదయం ఖైరతాబాద్ చౌరస్తాలో భారీ మానవహారం నిర్మించారు. గంటపాటు ఆందోళన చేసి బీసీలకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ, బీసీ రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్, బీజేపీ లు పదే పదే మోసానికి పాల్పడుతున్నాయని అన్నారు. దొంగ జీవోలు ఇచ్చిన కాంగ్రెస్, బీసీ బిల్లును పాస్ చేయించాల్సిన బీజేపీ లు బీసీ బంద్ కు మద్దతు తెలపటం నవ్వులాటల ఉందని విమర్శించారు. బీజేపీ, కాంగ్రెస్ ల తీరు హంతకులే వచ్చి నివాళులు అర్పించినట్లు ఉందన్నారు. నిజంగా బీసీ రిజర్వేషన్ల పై బీజేపీకి చిత్తశుద్ధి ఉంటే తెలంగాణ బీజేపీ ఎంపీలు మోడీ కాళ్లు పట్టుకొనైనా రిజర్వేషన్లు సాధించాలని డిమాండ్ చేశారు. 8 మంది ఎంపీలు రాజీనామా చేస్తే బీసీ బిల్లు నడుచుకుంటూ వస్తుందని కవిత అన్నారు. త్యాగాల ద్వారానే తెలంగాణ ఏర్పడిందని...